అపోహ

డచ్చికథకు స్వేచ్ఛానువాదం

శ్రీ కె. బి. ఆచార్య

1

ఒకప్పుడు నాకొక విధివాదితో పరిచయం ప్రాప్తించింది. ఆ పరిచయపు జాడలు నాలో యింకా అల్లానే అచిచ్ఛిన్నంగా మరుసుపడివున్నాయి. మానవజీవితాల్ని ఉన్నతశిఖరాల కెక్కించినా, అస్టిమశాంతకాలకు అణగద్రొక్కేసి నా విధివిలాసమేనని నాకూ తెలుసును. మన పై దర్జా చలాయించేదే 'విధి' అని నాకూ గట్టినమ్మకం వుంది - లేకపోలేదు. కానీ ఐనదానికి కానిదానికీకూడా ఆదికిముందే విధి పేరు చెప్పుకుంటూ ఉపేక్షించడంకంటే వెఱ్ఱితనం మరొకటి వేరే వుండదు, 'విధి అలంఘ్యం' అంటూనే సోమరిపోతులై తమ కర్మలను నిందించుకుంటూ క్రుల్లి కృశించిపోయేవాళ్ళను, నిలువునా ప్రాణాలు తీస్తూండికూడా 'ఒకరి కర్మలకు వొకరు కర్తలా నాయనా?' అంటూ వేదాంతవాక్యాలు వల్లించేవాళ్ళను చూస్తూంటే వళ్ళు మండుకొచ్చేమాట నిజం. తేళ్ళూ, జెర్రెలూ ప్రాకుతూన్నట్లు వుంటుందంటే వుండదు! సంఘం, నిషేధాలూ, యీ మూఢాచారాలూ కొద్దో గొప్పో మానవజాతికి అపకారం చెప్పి చేస్తూనేవున్నాయి - కానీ - ఇది లోకన్యాయం! అది వాళ్ళకర్మ! వాళ్ళ విధి!.....

2

ఆనాడు నేనొక విందుకు వెళ్ళేను. కాకతాళీయంగా నాప్రక్కతనితో ప్రస్తావన కలసింది. అతడు రాజకుమారుడే, ఐనా కష్టసుఖాలు తెలిసినవాడిలా కనపడ్డాడు. అతనితో నాకు, అదే పరిచయం. మాటలప్రసక్తిని నన్ను గుర్తించి అతనే ప్రసంగాన్నిల్లా మార్చాడు.

"మీరు-అంతా సరిగ్గానే రాశారు. కానీ, యీ విషయంలోనే పెద్దలోపం చేశారనకతప్పదు. చేశారుకూడానూ.... 'విధిని యెదుర్కొనవలెను గానీ దానికి సదా దాసానుదాసు లౌతూ విధి మహోత్కృష్టమైన ప్రభావము గలదనియు, అంలఘ్యమనియు, స్తుతించుకుంటూ అప్రయత్నులు కాక విధిని యెదుర్కొన, ప్రతివాడునూ నడుము బిగించవలెను...' యిల్లా రాశారు. కానీ విధి ప్రబలమైనదే! దాన్ని దాటడం అనుకున్నంత శక్యమాండీ?..."

ఎఱ్ఱబడిన అతని ముఖాన్ని, ఆ అంధోళినా చూస్తూంటే యేదో సామాన్య ప్రవృత్తివలె గోచరించలేదు. దెబ్బతిన్న త్రాచు బుసలు కొడుతూన్నట్లు వెళ్లబుచ్చుతున్నాడు.

ఇంతలో హాలంతా దీపాలతో కళకళలాడింది. పచ్చని పూలతీగెకొనలు కిటికీల నుండా లోనికి యెగబ్రాకుతూ చువ్వలకు చుట్టుకుంటున్నాయి. రంగురంగు దీపాలతో హాలంతా దేదీప్యమానంగా వుంది.

"అన్నానని మీ రేమీ— అబ్బా! ఎంతబాగుందీ?" అంటూనే నా వేలి ఇద్ర నీలపుటుంగరాన్ని కోరికోరి చూస్తూ, ఒక్కసారి యిమ్మని కోరేడు.

నాకైతేమాత్రం తీసి యివ్వడానికి అంతగా మనస్కరించలేదు. కానీ, అతని మాటను కాదనలేకపోయాను. సరే— మొగమాటం కొద్దీ వుంగరాన్ని పట్టి లాగి అతనిచేతిలో వుంచాను. దాన్ని త్రిప్పిచూస్తూ; 'స్వజాతిలో యింతవురువ దొరకడం అంటే సామాన్యమైంది కాదుసుమండీ! ఇది మీఅదృష్టం అన్నమాట" అని ప్రశంసిస్తోనే వున్నాడు.

ఇంతలో జనం బిలబిలా లేచి నించుంటున్నారు. రాజు, కుమారరాజా, వారి వెన్క భృత్యులూ తిండోపతంగాలుగా వొకరివెంట వొకరు వస్తూన్నారు. ఇక వారు మాముందునించే వెళ్ళాలి. సరే - మేమూ వెంటనే లేచి నిలుచున్నాము. హాలంతా జనంతో కిటకిటలాడిపోతూంది.

'ఇదిగోనండీ! మీవుంగరం' అనిన్నీ అతనూ అందించబోయాడు. జనం మీదమీదకి త్రోసుకు వచ్చేస్తున్నారు. అంచేత, యిక అవకాశం చిక్కదని, 'మీవద్దనే వుంచండి' అని కేక వేస్తూనేవున్నాను, జనం మామధ్య నుంచి త్రోసివేసుకుపోయారు.

కొద్దిసేపటికల్లా జనసంకులం తగ్గింది. అతను నావద్దకు సమీపిస్తూనే, 'ఏమండీ, తీసుకున్నారా వుంగరం?' అనేసరికల్లా నాసుండె గుభేలుమంది.

'ఏం మీరు—'

'మీవద్దనే వుంచమంటిని గదూ!..... నేను తీసుకోండే!" అని నేను ఆందోళనగా అనేసరికి అతను గక్కున మనిపోయాడు.

'ఇదిగోనండీ! మీవుంగరం' అని నే అందించానుగదండీ!

'అబ్బే! నే తీసుకోండే! జనం త్రోసుకు వస్తూన్నారుగదా అని మీవద్దనే వుంచండి కేకవేశాను మరి.'

'ఏమో మరి, నాకు వినబడండే! ఇదిగోండని వుంగరాన్ని మాత్రం అందించాను మరి! ఆ రొక్కటంలో తీసుకుండీ, లేందీ యేం తెలుస్తుందీ? అందించడం మట్టుకు అందించాను మరి,' అని అతను సుచ్చిసుచ్చి చెప్తూంటే నాకేమీ పాలుపోక అల్లానే నిలుచుండి పోయాను.

'ఇప్పటికైనా తొందరపడి వెతుకుదాం రండి,' అంటూ అతను వెతకడం ప్రారంభించాడు. అతనితోపాటు నేనూ ఆ చుట్టుప్రక్కలంతా గాలించాను. అతనూ నేనూ కూడా వెతికినచోటనే పదిసార్లు వెతికేం. కానీ, వుంగరం యెక్కడా కనుపించలేదు. ఆయింటియజమానికికూడా వెంటనే తెలియపర్చాము. పాపం! ఆ అధికారికూడా వెంటనే వెతికించాడు. ఎంతమంది వెతికితేమి? ఎక్కడైనా ఉంటేనా కనిపించేందుకు?

ఆ వుంగరాన్ని నా ప్రాణసమానంగా చూచుకుండేవాణ్ణి. ఇప్పటికీ అది రెండుసార్లు పోయిమరీ దొరికింది... ఇది మూడవసారి... ఇక దొరుకుతుందా?... నాకు నమ్మకం లేదు,... 'అయ్యో, స్వజాతినీలమే' అన్న జిజ్ఞాసకొద్దీ ఆ కుర్చీలో కూలబడ్డాను.

మేము వెతుకుతూంటే, 'ఏమిటండీ?... ఏమిటండీ' అంటూ, వొకర్ని త్రోసుకుని వొకరు ముందుకొచ్చి నన్ను వేధించుకుతిండం మొదలు పెట్టేరు. వెతికేవాడు, నిజాన్ని ఆలోచించేవాడూ- ఎవ్వరూ లేడక్కడ. ఆ గుంపును త్రోసుకుంటూ, ముందుకొచ్చి, 'ఏమిటండీ' అని అప్పుడే వచ్చినవాడు యెవడై నా ఆనడమేతడవుగా,

"పాపం! యీయన వుంగరం పోయిందట"

"అయ్యో పాపం, ఎంతసనైందీ? అయినా యెలా పడిపోయిందో' అని యింకొకడు.

"ఎంతనేపైందీ?" అని మఱొకడు,

"సరిగ్గా, వెతకండీ, యెక్కడకు పోతుందిగనక?" అని మరో ప్రబుద్ధుడు,

'పాపం, యెంత శ్రమిదో, యేమో' అని యింకొకడు. ఇల్లా తలొకమాటా అంటూ మాచుట్టూ గుట్టడినేశారు. ఒకవైపున అంత వుంగరం పోయిందిగదా అన్నవిచారం బాధిస్తోంటే, యింకా నీళ్లప్రశ్నపరంపరసు అష్టావధానాలూ, శతావధానాలూ యెక్కడ చెయ్యను! హృదయాన్ని కొస్త చిక్కబట్టుకుని పెడచెవి పెట్టి వూరుకున్నాను. అంతకంటే మరి యింకేం చెయ్యగలం!

వెతికీ వెతికీ అతనూ నాప్రక్కనుంచుని భిన్నుడై, ఇంకా ఆప్రాంతాలన్నీ కొనఆతో చూస్తూనేవున్నాడు. ఉంగరం నిష్కారణంగా పోయిందే అన్న ఆలోచన నాకు పీడిస్తూనేవుంది. ఒకవేళ ... అతనుగానీ దొంగిలించలేదుగదా! ... ఐనా అతనికి యీవుంగరం యెందుకు? ఉంగరాలు లేకనా! రాజాధిరాజకుమారుడు!! ... అదీగాక పరువు ప్రతిష్ఠలుగల కుటుంబాలో వాడుగానీ అల్లరచిల్లరవాడుకాడుకదా!... అబ్బే!...అలా యెన్నటికీ జరిగివుండదు— ఏంపేరుప్రకాస్తులు కలవాడుగానీ...ఆసామీగా ఆకతాయితనంగా తిరిగేవాడు కాడుగదా! ఇక ... అతనికి కావాల్సినాముష్టివుంగరం-అన్న ఆలోచనతో లెప్పవెయ్యకుండా ఓకంట కనిపెడుతూనే వున్నాను.

అతను యీ ధోరణిలోనే లేడు. ఇంకా అల్లానే పాలిపోయినముఖంతో పరిసరప్రాంతాలనే పరికిస్తూన్నాడు. ఆరాజకుమారుడు అంతపని చేసివుండ డని నేను అనుకున్నానే గానీ మనసులో కొంత ... అనుమానం పీడిస్తూనేవుంది.

'రేపు సాయంత్రం నేను ... అటువంటి వుంగరాన్నే వొకదాన్ని...మీకు...యిస్తదల్చుచున్నాను! మీరు అనుగ్రహించాలి' అని అతను జంకుతూ అన్నాడు. 'అంతకంటే నేనేమాత్రం చేసేది యేముందిగనక?' అని తిరిగి అన్నాడు.

'నాకెందుకండీ?...నావుంగరమే నాకు లేనప్పుడు, మరోవుంగరం అట్టిదే వుండి నన్ను వుద్ధరించే దేముందీ? అది పోవాల్సి వుంది- దానికి మీ రేంచేస్తారు, నే నేం చేస్తాను ... చెయ్యగలదేదో ... చెయ్యనే చేశాము."

"ఆమాట నిజమే అనుకోండి."

"మీమాటను కాదనడం కాదు, మీ చేతిలో పోయిందిగనక అల్లా అన్నారు. అదే నాచేతిలో పోతేనో—...నే నెవర్ని దండించను?...ఇంతకీ అది యిల్లా పోవాలనివుంది..." అని నేను అనడంలో అతనూ గట్టిపట్టు పట్టలేకపోయాడు.

ఈమాట లనేసి నేను లేచి గబగబా వచ్చేశాను. అతనూ అడుగుల్లో అడుగులు వేసుకుంటూ యింటిముఖం పట్టేడు.

3

కారణాంతరంవల్ల నేనే వెనకబడ్డాను. 'అతనే సంగ్రహించి వుంటాడండీ' అని ఒకాయన నావెనకాల వస్తూనే అన్నాడు. నాకు మాత్రం నమ్మకం లేని మాట నిజం.

"ఆ ఆయన కెందుకు?...రాజకుమారుడికి యీమాత్రంవుంగరాలే కొదవైపోయినాయా?" అని నే వాదించాను.

"మీకు తెలీదండీ! అతను గజకొంగ!" అని మరొకడు.

"ఏం రాజకుమారుడైతే మాత్రం దొంగకాకూడదని యెక్కడుందీ?... అందుకనే "మహా గొప్పరాజు" అంటూ దీర్ఘాలు తీశాడు యింకో ఆయన.

"గొప్పవాళ్ళే యిటువంటివన్నీ చేసేది" అని యెత్తిపొడిచాడు మరో అనుభవశాలి!

"అయితేం - రాజాధిరాజులుగా - చేసినా కప్పడిపోతాయి. అదే నాబోటి నీబోటి వీడాడనుకో — ఏం కర్మం యెరుగకపోయినా పీళ్లసత్తమీదే అనిస్థూరం పడేనూటే నిజం! అది లోకన్యాయం! ఎందుకులే!"

"ఈమాట చెప్పేవురా" అని, నేనే హితుడు రగిలిపోయినమనసుతో వెళ్లబుచ్చితే, హెచ్చరించాడు.

"పోలీసురిపోర్టు చెయ్యకపూరుకుంటారేం?" అని యింకో ఆయన ధాటీగా జవాబిచ్చాడు.

"ఆయన కెందుకయ్యా! మీ వెఱ్ఱిగానీ" అని నే తిరిగి అనకుండా వుండలేకపోయాను.

"జాదగాడికి డబ్బే అవసరంలేదా! త్రాగుబోతినికూడా వదంతు! వాటికన్నింటికీ యెక్కడనుంచి వస్తుందీ? ... డబ్బు వత్తిడి వచ్చినప్పుడెల్లా యిదే వ్యాపారమాయె!"

"వాళ్లయింట్లోకూడా నగలూ, నట్రా యెత్తుతనినిపోయి ఐనకొడకు అమ్ముకోవడం వల్లనే, ఓరాగిపైసకూడా వీడికి అందనిర్వడంలేదు. అంచేత వూరుమీద యీల్లా పడుతూన్నాడు"

"మరి యెక్కడనుంచి వస్తోందీ — యీముండల ముతాకోయకు!" అంటూ మాటలు ముదిరిపోతూన్నాయి. అతను నిజంగా అట్టివాడు అవడం, కాకపోవడం అన్నది వేరేసంగతి, కానీ రానురాను వీళ్లమాటలు శ్రుతిమించిపోతూన్నాయి. అని నే నిక భరించలేకపోయాను"

"సరే - ఏమైనాకానీ-నేమాత్రంబ్రిపోర్టు చేసేది లేదు." అంటూనే అక్కడనుంచి లేచిపోయాను విసుగులదలకొద్దీను. ఓడంటే కంసంఅంతా వోడంటుంది గదా లోకం! ఏమి సబబు! అన్న ఆలోచనతోనే యిల్లు చేరేను.

ఆమరునాడు సాయంత్రం నాబల్లమీద అప్పుడే విడిన సులాబీలు, విజటింగుకార్డు, వున్నాయి. రాజకుమారుడువచ్చి నన్నుపిలవకుండా వెళ్లిపోయాడు. ఊంగరం తెచ్చాడేమోనని చూచాను. కానీ లేలేదు. అతను మళ్లీ కనబడనేలేదు.

4

ఆతర్వాత కొన్నేళ్లకు పట్టణం వెళ్ళేను. నేనూ, నాస్నేహితుని సతి, చూడామణి, ఆమెకుమారుడు సుందరరాజూ కలసి పబ్లిక్ గార్డన్సుచూసి యింటికితిరిగి పోతూన్నాము. రోడ్లకు యిరుప్రక్కలా వున్న చెట్ల పలవలు చిలువలు అల్లుకుని చల్లని నీడను యిస్తూన్నాయి. అందులోనూ కాలినడకను అవడాన్ని నాకుమరీ వుల్లాసకరంగావుంది. ఆవసంతకాలపు యెండల్లోను, చిగిర్చినచెట్ల క్రిందనుంచి పోతోంటే ప్రాణానికి హాయని పించింది. మేంలోకాభిరామాయణం చెప్పుకుంటూ, వుండుండి పీస్తోన్న చల్లని చెట్ల గాలిలో మెల్లగా నడుస్తూపోకూడదని సమీపించాము.

"అదిగో! చూడండీ! ఆబగ్గీ గమనం యెంతో మనోహరంగా వుందో!" అని సుందరరాజు అనేసరికి మాదృష్టులన్నీ ఆ సార్టువైపే మళ్ళేయి.

"అబ్బా! ఎంత అందంగావుంది!..... నెవులు నిక్కబెట్టి, ఆకుచ్చులాంటితోకను పయ్యారంగా ఆడించుకుంటూ, డెక్కల ధ్వని చుట్టుపట్ల పిక్కటిల్లునట్లు రాజకీయితో పాతోన్న ఆబగ్గీకున్న అందచందాలు, ఆశోభ, కృతిమాలంకారమైన కాళ్లకు వస్తుందా! పిచ్చగానీ"

'ఏం కవిత్వం అల్లేవోయ్-సుందరరాజు!' అని మేం నవ్వుకుంటూ ముందుకు సాగిపోతోన్నాం.

ఇంతలో, 'అదిగో!...చూడండి!...చూడండి! అతనేనాడబ్బునుదొంగిలించాడు' అంటూ ఆమె కరవేగాన్ని పోతోన్న టాంగాను చూపిస్తూ ముందుకు సుబగబానడచింది. నేనూ ఆమె గమనాన్నే అనుకరించాను. నేనైతే అంతపరిగ్గా ఆ టాంగాను చూడలేదు గానీ, కొద్దికాలం కొన్నదానికి మల్లేమాత్రం కనబడింది. నాముగ్గురు పరిచయస్తుల దీ మాత్రం కాదు. అంతమట్టుకు నిజం! ఆ బండివాడి ముఖం కనబడిందిగానీ, లెప్పపాటులో దాటిపోవడాన్ని పోల్చలేకపోయాను. కానీ అతన్ని యెక్కడోమాత్రం చూచినట్లు అస్పష్టమైన బాధ యెందుకో పొందేను. ఎక్కడో, యేసందర్భంలోనో అతన్ని చూచినట్లు గుర్తుకు వస్తోందిగానీ ఘటనా అని విపక్షత తెలీడంలేదు. అతని పేరు నాలిక చివరకు వస్తోనేవుంది!

అతన్ని యెక్కడ చూచానా అన్న ఆలోచనతోనే నాళ్ళతో నడుస్తోన్నాను. ఇంతలో మరోటాంగా కంటబడింది. ఆ బండివాడిని చూడగానే, పేరు పెట్టిపిలిచాను. అతనూ పగ్గాలపట్టి లాగి చేత్తో సలాం చేశాడు. అతన్ని యెందుకు పిల్చిందీకూడా ఆ సలాం చేసినంతవరకూ తెలీనే లేదు.

"సిలాన్! రేపు నీబండి కాళీగా వుంటుందా?" అని నా ఆలోచన తెంచుకుని మాట్లాడేను.

"మీకోసమైనా, పిలుచేసుకుంటాను"

"ఎట్లుండికి-రహీమాన్ గానీ— నారాయణ్ గానీ కడితే ఇక నీస అసూయవుండదనుకుంటూన్నాను"

"ఆహా! నే నెప్పుడూ అసూయపడుణ్ణే నండీ" అని నవ్వుకున్నాడు. మేమందరం టాంగాలో యెక్కేము. టాంగా పూలతోక ఫ్లపు పోతోంది. బండి తరవేగాన్ని పరువులు తీస్తోంది పట్టణపువీథుల్లో.

"ఆ బోనాను-అతను...రాజకుమారుడు గదూ!...ఆనాడువిందులో కలసుకున్నాను! ..."అనిస్మృతికివచ్చేసరికి ఆశ్చర్యం వేసింది. నిజంగా ఆరాజకుమారుడే! కిళ్లీ కట్టినట్లు, సరిగ్గా అతనే కనబడుతూన్నాడు. వంటనే టాంగా ఆపించి, 'మీరు యిటికిపోండి నే తర్వాత వస్తాను'ని దిగిపోయాను. నా ఆత్రుతకో, వాడికి అర్థంకాకనో వొకరి కొకరు ముసుముసాలు మాచుకుని 'సరే' అన్నారు. (సశేషం)

మిరపకాయల పంట

(5-వ పేజీ తరువాయి)

మొక్కలమీద చల్లవలెను. ఆలాగు చల్లితే ఆకులమీద పడ్డ సల్ఫేటునీళ్లు కొట్టుకుపోతాయి. ఈలాగుచేస్తే నాలుగైదురోజుల లోనే మొక్కలు బాగా పెరుగుతాయి. వాటికి మంచిరంగుకూడా కలుగుతుంది. అవసరమనితోచినప్పుడల్లా మళ్లలో గడ్డిమొక్కలను తీసేస్తూవుండవలెను. చెత్త చెదారంకూడా వుండగూడదు. ఒక పెన్సలు పైజుగల వెదురుపుల్లతో చెత్తను తీసివేయవచ్చును. దీనికొన వాడిగాను కొసాగ్రాను వుండవలెను. అవసరమని తోచినపుడల్లా నీళ్లను చల్లుతూవుండవలెను. మొక్కలు బాగా పెరిగినతరువాత మళ్లలో నీళ్లు పెట్టడానికి అవకాశంవుంటే మళ్లకు మధ్యగా కాలువలనుచేసి వాటిగుండా మళ్లకు నీళ్లను పెట్టవలెను. చేతితో మళ్లలో నీళ్లను పోయడం అంతే మంచిపద్ధతికాదు. ఈలాగు చేస్తే ప్రతిరోజున నీళ్లను పోయవలసిన అవసరంకూడా వుండదు.

వుత్తమమైన పద్ధతి

ఈ మొక్కలను పొలాలలో నాటడానికి నాలుగైదువారాలలో యివి సిద్ధంగా వుంటాయి. అప్పటికి యివి 6.8 అంగుళాలవరకు పెరుగుతాయి. ఏప్రోవకరోజున సాయింకాలంపూట మబ్బు పట్టినప్పుడు యీమొక్కలను పొలంలో నాటవలెను. ముసురుగావున్న రోజు మిక్కిలి అనుకూలంగా వుంటుంది. ముందు మళ్లలో విస్తారంగ నీళ్లుచల్లాలి. ఆటుపిమ్మట 6-8 గంటల వరకు ఆగి తరువాత మొక్కలను వూడతీయ్యాలి. నీళ్లు భూమిలో బాగా యింకడానికి వాడిగావున్న కొనగల వక సన్నని పుల్లతో మళ్లలో చాలాచోట్ల 5-6 అంగుళాలు లోతుగా పొడవాలి. తరువాతనే మళ్లలో నీళ్లు పొయ్యాలి.

నారును పెరికిన వెంటనే నాటకుండా వున్నాకూడా వకటిరెండురోజులు వూరుకున్నాకూడా ఆ మొక్కలు చావవు. ఐతేనాటిని తేమగాను చల్లగాను వున్నప్రదేశంలో వుంచవలెను. వీటిని తీయడంలో వీటివేళ్లు తెగిపోగూడదు. తొల్లికతో పెకలిస్తే వేళ్లు తెగవు. తరువాత వీటిని చిన్నచిన్నకట్టలుగా కట్టి వీటిని లోతులేని తట్టలలో (పల్లికటు) పెట్టి వుంచవలెను. వాటిమీద నీళ్లను చిలకరిస్తూ వుండవలెను. వాటిని యీలాగే పొలంలోకి తీసుకొనివెళ్లవలెను. ఎండవేడి చాలా హెచ్చుగా వుంటే యీతట్టలమీద అరిటాకులుగాని తడిగుడ్డలనుగాని కప్పవలెను. పొలం యేర్పరచినచాళ్లలో 3,4 అంగుళాలలోతుగా తొల్లికతో పెకలించవలెను. 3,4 అంగుళాలలోతుగలు వక గోతిలో వకటిరెండు మొక్కలవంకున నాటవచ్చును. మొక్కలను గోతులలో పెట్టవంలో ముఖ్యమైన వేళ్లు నలిగిపోగూడదు. మొక్కలను యొక్కువలోనుగా నాటగూడదు. అవి పసరురంగుగా వుండే కాడిపైగానే వుండవలెను గాని గోతిలో కప్పివేయబడివుండగూడదు. తరువాత మొక్కచుట్టూవున్న మట్టిని రెండుచేతులతోను గట్టిగా అదుముకు అదిమి నొక్కవలెను. అప్పుడు వేళ్లు మట్టిలో బాగా స్థిరపడతాయి. ఇది చాలా అవసరం. మొక్కలు బాగా పెరగకపోతే మొక్కచుట్టు పళ్లాలను చెయ్యవలెను. వర్షం కురవకపోతే మొక్కను నాటినతరువాత రెండురోజుల వరకు వుదయం సాయంత్రంకూడా పళ్లాలో నీళ్లుపోస్తూవుండవలెను. అటుతరువాత రోజుకు వకసారి నీళ్లు పోస్తే చాలును. చాళ్లను తీసిన యెడల మొక్కలను నాటడం నీళ్లుపోయడం వక్కసారే జరగాలి. మొక్కలను నాటినవెంటనే నీళ్లు వాటికి అందాలి.

చాళ్లను యేర్పరచి మొదటిరోజు నీళ్లను పోసినయడల మళ్లీ అయిదురోజులదాకా నీళ్లుపోయ నక్కరలేదు. మొక్కలు బాగా పెరుగడానికి వారంరోజులు పడుతుంది. కొందరు చాళ్లను చెయ్యకుండా మొదటనే మొక్కల చుట్టూ పళ్లాలను చేస్తారు. ఈ పద్ధతిలో మొక్కలు నాటినవెంటనే పళ్లెం చేసి దానిలో నీళ్లను పొయ్యాలి.

గుంటూరుజిల్లా అభిప్రాయం

మట్టిని తరుచుగా కదుపుతూవుండాలి. దుబ్బులను తీసేస్తూవుండాలి. మొక్కలకు దగ్గిరగా వున్న మట్టిని కదుపుతూ వుండాలి. ఇదువల్ల భూమిలోపలికి గాలి చొరబడుతుంది. గుంటూరుజిల్లాలో మొక్కలకు పువ్వులు పుట్టగానే వాగలితో చాళ్లకు మధ్యగా దున్నుతారు. ఇందువల్ల వేళ్లు బాగా పెరుగుతాయని వారి అభిప్రాయం. గొప్పవాన కురిసినపుడు యీ చాళ్లే కాలువలుగా పనిచేస్తాయి. వాన నీరు వీటిగుండా పారుతూవుంటుంది. గనక యెట్ల పరిస్థితులను వాడకుండా వుండడం మంచిది. మొక్కలను చేలో నాటినతరువాత నాలుగు లేక ఆరువారాల లో మిరప మొక్కలకు పువ్వులు పూస్తాయి. మరి రెండు వారాలకు మిరపపళ్లు పండడం ఆరంభిమవుతుంది. పండడం ఆరంభం అయినప్పటినుంచిన్ని ఆపళ్లను తీసుకొంటూనే వుండవలెను. 5-6 తడవులలో అన్నిపళ్లను కూడా తీసి భద్రపరచవలెను. ఈపని 3-4 నెలలలో పూర్తి అవుతుంది. ప్రతితడవను మొక్కల నుంచితీసినపళ్లన్నింటినిపరుచైనట్టిన్నిశుభ్రమైనట్టిన్ని భూమిమీద పలచపలచగా పరవవలెను. ఈభూమిని మొదట మట్టితోను పేడతోను అలుకవలెను. రోజుకు రెండుమూడు సారులు యీ పళ్లను అటూయిటూ దొర్లిస్తూ వుండవలెను. సాయంకాలం కాగానే వాటిని చిన్న, చిన్న కుప్పలుగా పోగుచేసి వాటిమీదఎండుగడ్డినిగాని, తాటాకులనుగాని కప్పివుంచవలెను. లేకపోతే వాటిమీద మంచుపడుతుంది. అవి తడిసిపోతాయి. పళ్లను వత్తుగ పరచడం వాటిని తరుచుగా కదలించకపోవడం వాటిమీద వానకురియడం లేక మంచుపడడం, యీలాటివి జరిగితే పళ్లు చూడడానికి ఆకర్షకంగా వుండవు. అవి తరుచుగా బూజురంగును కలిగివుంటాయి. వీటిలో బాగా పండినపళ్లు యెలాగైనా కలిసినట్టయితే వీటిని యెరి తీసివెయ్యవలెను. అవి తెలుపురంగుగా వుంటాయి. ఈలాటివి చాలా వున్నట్టయితే కొనేవారు ధరను తగ్గిస్తారు. పళ్లు సగం యెండినతరువాత వాటిమీద మెల్లిగా నడిచినట్టయితే అవి చదునుగా అవతాయి. అప్పుడు యివి కొద్దిస్థలంలోకి యిముడుతాయి. వీటిని చదును చేస్తే వీటిని సులభంగా బుట్టలలో పెట్టవచ్చును. ఈ పళ్లను పదిరోజులు ఎండలో పెడితే అవి బాగా ఎండిపోతాయి. తరువాత వాటిని అమ్మేవరకును వాటిని నిలువచేసివుంచవలెను.

వక యకరం పొలంలో నాలుగు లేక అయిదువేలపానులు తూకంగల పళ్లు పండుతాయి. వీటిని యెండబెడితే వీటితూకం 1000 లేక 1500 పానులుకంటె హెచ్చుగా వుండదు. యుద్ధానికిపూర్వం వక యకరం పొలంలోపండేపళ్లవల్ల 100 లేక 150 రూపాయలు లాభం వస్తూవుండేది గాని ఆకుమడులలో వున్న వీటికి చీడపురుగులు దండెరుగా ఆప్ అనే జబ్బును కలిగిస్తాయి. ఈ జబ్బు కాడ అడుగుభాగంలో కలుగుతుంది. ఈలేత మొక్కలు వాడిపోతాయి. తరుచుగా నీళ్లు పెట్టడం,నీళ్లు నిలువవుండకుండా చెయ్యడం మొక్కలను విడివిడిగాను పలుచగాను నాటడం యీపద్ధతుల నవలంబిస్తే యీ జబ్బు కలుగదు.

మొక్కలకు పూతకలిగేసమయంలో దయిబాకులని జబ్బు కలుగుతుంది. ఇది కూడా చీడపురుగులవల్లనే కలుగుతుంది. పువ్వులు వాడిపోయి రాలిపోతాయి. పువ్వుల కొడలుకుండా యీజబ్బు చెట్టు కొడకుకూడా వ్యాపిస్తుంది. కాని దీనివల్ల దిగువభాగానికి నష్టం కలుగదు. ఈజబ్బు పళ్లకుకూడా కలుగుతుంది. ఆపుడు వాటికి నలుపురంగు కలుగుతుంది. అవి మణిగిపోతాయి. చెడిపోయిన కొమ్మలను కోసేసి వాటిని కాల్చివేయవలెను. లేదా 100 కి వకటివంకున కలుపబడిన బోర్డియా మిశ్రమాన్ని మొక్కలమీద చిలకరించవలెను.

లీసుకర్లిలను అనే మరివక జబ్బుకూడా కలుగుతుంది. ఆకులు ముడుచుకొనిపోతాయి. వీటిసైజు కూడా తగ్గిపోతుంది. పళ్లు యేపుగా పెరగవు. ఈజబ్బు కూడా ఆకుమడిలోనే కలుగుతుంది. కాని తరుచుగా యిది మొక్కలను చేలో నాటినతరువాతనే కలుగుతుంది. దీనికి నిర్ధారణయైన చికిత్స లేదు గాన చెడిపోయిన మొక్కలను వెంటనే పీకేసి వాటిని తగులబెట్టవలెను.

చెదపురుగులు త్రిప్సులు మొదలైనక్రిముల వల్లకూడా యీ మొక్కలకు హాని కలుగుతుంది. ఈ క్రిముల జాతులు చాలా కొద్దిగానే వున్నాయి. అన్నిచోట్లను యివి వుండవు. ఏవో కొన్నిచోట్లలో మాత్రమే వుంటాయి.

చాలాకాలం నిలవవున్న శ్రేష్ఠమైన ఫారం యార్డు యెరువును చేలో వెయ్యవలెను. వెనకటిపంటతాలుకు మోడులుసేళ్లు మొదలైనవాటిని చేలోనుంచి పూర్తిగాతివ్వి తీసివేయవలెను. వేపాకెండజలపిండి, ఆముదంగింజలపిండి ఇంకను యిదికూడా చెదపురుగులను చంపేస్తాయి. మధ్యరాష్ట్రాల్లో ఆకుమడులలోని లేత మొక్కలనుము.

వేళ్లను ముంచుగా యింకనకలిపినీళ్లలో ముంచితారు తరువాతనేవాటిని చేలోనాటుతారు.

ట్రిప్సు అనే క్రిములు మిక్కిలి చిన్నవి. వీటివల్ల ఆకులు మెలిదిరుగుతాయి. పువ్వులు రాలిపోతాయి. మొక్కలలో కొన్ని గిడ్డబారుతాయి. కొన్ని చచ్చిపోతాయి. వీటి బాధ వర్షాకాలంలో చాలా హెచ్చుగాను, వర్షాకాలంలో చాలా తక్కువగాను వుంటుంది. కొన్నిజాతుల విత్తనాలను యీ మొక్కలు బాధించజాలవు. అటువంటి జాతుల విత్తనాలనే నల్లవలెను. ఇంపీరియలుపూసా 46 ఏ అనే రకమును 39 రిప్పీలును అనే రకములు ట్రిప్సు అనే జాతి క్రిములు బాధించలేవని మద్రాసుప్రభుత్వం వారి వ్యవసాయశాఖవారు కనిపెట్టారు.

(ఇండియను ఫార్మింగ్)

"A-1" REGULATOR

WEST END A1

As impressive as its name implies

వేరుకుతగ్గట్లుగా ఈ "ఎ-1" రెగ్యులేటరు, దాని తరగతి మీడియంపైజు జేబుగడియారాలన్నిటిలో ప్రశస్తమైనది. అదిదృఢమైనది, ఎక్కువకాలం మన్నను. చూపులకు అందంగా వుంటుంది. గిల్టుపూత పూయబడిన దానియంత్రము అంతా శ్రేష్ఠమైన పాలూనుతో, సంవత్సరాలతరబడి న్యూరంబర్గ పరిమాణాలన్ని చూపించేటట్లు తయారుచేయబడినది. "ఎ-1" రెగ్యులేటరు డబ్బుకు తగినవిలువ కలది. కొంటవాడుకు తొలగలిగే దానికన్న అద్వితీయమైనది.



వెస్టెండు "ఎ-1" రెగ్యులేటరు

16"ద్ధమైన కీలెక్కడియారం. యంత్రాలు దుమ్ము, చెమ్మ తగలకుండా లోపలింట్లో ఏర్పాటుచేయబడినది. నికెల్ పిల్వర్‌కేసు, రోమన్ లేక అరబిక్ అంకెలు గలది ... ... రు. 45

16 పైజు "ఎ-1" రెగ్యులేటరు.

వెస్టెండు వాచ్ కంపెనీ, బొంబాయి అండ్ కలకత్తా.

WEST END WATCH CO.,

BOMBAY CALCUTTA

అగరు

సాటిలేని సుగంధము

ఆహ్లాదకరమైన, నిర్మలమైన మధుర వాసనలుగల వస్తువులన్ని మేళవింపబడినవి. అగరు చిరకాలముగా వాడబడుచున్న ప్రశస్తమగు యిండియన్ అత్తరు.

BENGAL CHEMICAL.

Calcutta :: Bombay.

ఏజంట్లు: ఎస్. దేశాయి గొంజాల్ & కో, 41, బందరు వీధి, మద్రాసు.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, వేనకుపేలరోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూ॥గో॥

"ఎనర్జల్"



తేనీరు, కాఫీ, కోకో, వీట్లకన్న, ఆరోగ్యము, రుచికరమైనది. "ఎనర్జల్"

ఎనర్జల్ బలమున్ను, అత్యద్భుతమైన శక్తిన్ని కలిగించే గుణము కలది. దీని నిజమును పరీక్షించి చూడుడు

Allenburys

అలెన్‌బరీస్‌వారి పేరొందిన నరకులు దొరకటం చాలా కష్టం. కొన్ని యుద్ధకాలంలో అనలు దొరకవు. ఇంతకాలం నమ్మకంగా పనిచేసిన, యీ నరకులు, నదుపాయం యేర్పడిన వెంటనే యథాప్రకారం బాగా నరఫరా యగునని భారతీయులు పూర్తిగా నమ్మవచ్చును.

Allenburys

FOODS · FEEDERS
RUSKS
HALIBORANGE
CASTOR OIL
BYNIN AMARA

Allen & Hanburys Ltd.
(Incorporated in England)
Clive Buildings,
CALCUTTA

జమున
మూలికా తైలం

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, కర్బాన్, చర్మ, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, రక్త గడ్డలు, మొదలగు సమస్తచర్మవ్యాధులను మాన్పును. జమున అన్నిచోట్ల దొరుకును.
పెద్ద డబ్బి 12 అణా చిన్న డబ్బి 2½ అణా
పి శే కెమికల్ వర్క్సు, గుంతకల్.
మద్రాసు యేజంట్లు:—సెలవు: అంయుడ్ ట్రేడ్ యేజన్సీస్, త్యాగరాయనగరు, మద్రాసు.

ప్రకటన

నూరవసంబరు నూలులో జరీభుగడి

చీరలు, కలరువారి, రకరకాలుగల 3 అం॥ నుంచి 6 అం॥ వెడల్పు గల పోచ దార్లు గలవి 5 గజ నుంచి 6, 7 గజల పొడవుగల చీరలు న్యూరంటీ రంగులలో గజం కూ. 2-8-0 మొదలు కూ. 3-8-0 లో గలవు డిటా జిల్కు, జరీ దార్లు గజం కూ. 3-8-0 మొదలు కూ. 6-0-0 వరకు గలవు. ఒకదఫా పరీక్షించి చూడండి.

ఆర్డరుతో 25% ఎడ్వాన్సు పంపవలెను.

శి. లింగిశెట్టి, జవళివ్యాపారి, కోయంబత్తూరు
C. LINGI CHETTY.

ప్రసిద్ధమైన హీరా టానిక్

వ్యర్థమైపోవు మీ ప్రాయమున్ను బలమున్ను పెరుగుటకు ఈ ఔషధం అమూల్యమైనమూలికలచే శాస్త్రోక్తముగ తయారుచేయబడినది

దీని సేవనచేత అతి శీఘ్రముగ నరముల దౌర్బల్యము గుణమగును. అట్లు ఒక్కవారములోగ అభివృద్ధి తెలియక యుండిన యెడల ఔషధమును వాపస్ చేసి పూర్తి డబ్బు తీసికొనవచ్చును.

మూత్రములో చక్కెర యుండుట, పురుషత్వము లేక యుండుట, వీర్యహీనము, స్వప్నస్కలనము మరియు అనేకవిధములైన మూత్రరోగములకు సంబంధమైనరోగములు, ఆయాసము, ఆకలి లేక యుండుట, కడుపునొప్పి, మలబంధమున, ఇన్‌ఫ్లుయెంజ, మరియు ఋతుసంబంధమైన తగ్గు, ఇదియూ గాక మూత్రము సరిగా పోకయుండుట, ముట్టుదోషము, సరియైన కాలములలో గాక యుండుట, నడుమునొప్పి, బహిష్టు హెచ్చుతక్కువగుట, మరియు ఇతర ముట్టు సంధబంధమైన కాయిలా, ప్రసవకాలములలో తొందరలు, పీటికి ఈ ఔషధముతో పూర్తి గుణము కనుపించును.

మలేరియా జ్వరము, న్యుమోనియా, టైఫాయిడ్ మరియు వేసాబాడ్యములలో వచ్చు నరములు బలహీనమునకు ఇది ఉత్తమమైన ఔషధము.

ఏవియు రోగము లేక యుండెడి వారలకు సహితము ఈ ఔషధము ఒక్కొక్క సెలవిడిచి సేవించినచో వీర్యము వృద్ధిజెందును.

40 మాత్రలు "హీరాటానిక్" సీసా 1-కి రు. 3-4-0
పోస్టుఖర్చు రు. 0-10-0 (మూడు బుడ్లు ఒకేసారి ఆర్డరుచేసినచో పోస్టేజి లేదు.)

గంభీర్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్సు,
బెంగుళూరు సిటి.

కథలూ - గాథలూ

[2-వ పేజీ తరువాయి]

ఏమునవరకులూ యిచ్చుకోవలసిన అగత్యం లేదని, ఏమేమో సంజాయిషీయిస్తూ తనపై అధికారియైన చీఫ్ ఇంజనీరుగారికి మనవి చేశాడు. అతడు యిచ్చిన సంజాయిషీనిన్నీ అడవరకు అతను సంజాయిషీ యిచ్చుకోవడానికి అవకాశం లేకపోయినసంగతినిన్నీ తెలుపుతూ చీఫ్ ఇంజనీరుగారు మిలిటరీ బోర్డువారికి ఒకమినిటును వ్రాసిపంపించారు. దీనిని మిలిటరీబోర్డువారు చిత్తగించి దీనిని గురించి మళ్లీ ఒక రిపోర్టును వ్రాసి గవర్నమెంటువారికి పంపించారు. అంతట ప్రభుత్వ యంత్రంయొక్క మరలన్నీ మళ్లీ తిరగడం ప్రారంభమైంది.

ఒక్కొక వ్యవహారం తమ దగ్గిరికి ఎన్నిమార్లు వచ్చినా సరే ఈ అధికారు లందరూ తమ కర్తవ్యాన్ని యథావిధిగా నిర్వర్తించే క్రమపద్ధతి, అందులో వారు చూపించే ఓపిక, నెమ్మదీ ప్రశంసనీయా లని చెప్పక తప్పదు.

పైన చెప్పినప్రకారం తమవద్దికి మళ్లీ వచ్చిన రిపోర్టుపైన గవర్నరుగారు మళ్లీ ఒక మినిటును రికార్డు చేశారు. ఆయనకవున్సిలులోని రెండవ సభ్యుడూ, మూడవసభ్యుడూ కూడా తమతమ అభిప్రాయాలను మళ్లీ సూచించారు. అందుపైన మళ్లీ గవర్నరుగారు తమ పర్యవసానపు అభిప్రాయాన్ని వ్రాశారు. అంతట ఈ వ్యవహారాన్ని మళ్లీ గవర్నరుగారి కవున్సిలుసమావేశంలో బహిరంగంగా చర్చించే తరుణం వచ్చింది. అంతట పైన చెప్పిన డాబుదర్పాలతోటే గవర్నరుగారి కవున్సిలుసభ మళ్లీ సమావేశమైంది. ఆసభవారు దీనిని గురించి మళ్లీ ఆలోచించి, చర్చించి, తీర్మానించి మిలిటరీబోర్డువారికి తమ తాకీదును పంపించారు. దాని పర్యవసానం యేమి టంటే ఆయేడువరకు లూ ఆ ఇంజనీరుగారు యిచ్చుకో నక్కర లేదని నిర్ణయించారు.

సభాయుతులైన గవర్నరుగారి నిర్ణయమును మళ్లీ యథాప్రకారంగా సీమలో కంపెనీ డైరెక్టరుల కోర్టువారికి పంపించారు. ఈవ్యవహారాన్ని మళ్లీ పునరాలోచన చేయవలసిందని ఇందు మళ్లీ వుత్తర్వుచేస్తేచెయ్యవచ్చును.

అసలు సంగతి

ఈబారకీచుల కిటికీఅద్దాల అసలు సంగతి ఏమిటంటే వాటిని చట్రాలలో పెట్టి మక్కుతో బిగించడానికి ముందుగా అవి కదలకుండా వాటి అంచులదగ్గిర సన్నమేకులను కొట్టలేదు. ఈసంగతి ఎలాగో బయటికి పొక్కింది. గాని ఈసంగతి బోర్డు ఆఫ్ కంట్రోలువారుగాని, వారి అధ్యక్షుడుగాని, కంపెనీడైరెక్టర్లకోర్టులో వున్న 24 మంది సభ్యులుగాని, వారి కార్యదర్శిగాని, చెన్నపట్నంగవర్నరుగారుగాని, వారి కవున్సిలు సభ్యులుగాని, వారి కార్యదర్శులుగాని, మిలిటరీబోర్డువారు గాని, చీఫ్ ఇంజనీరుగారుగాని, ఆసైనికదళంయొక్క జనరల్ అనే అధికారిగాని, ఆఫీసర్ల కమిటీవారుగాని, ఆఖరికి ఆబారకీచులు కట్టించిన ఇంజనీరుగారుగాని ఎరగరు. కారణం ఏమి టంటే వీ రెవ్వరూ పటాలకు అద్దాలు చట్రాలుకట్టే పని తెలిసినవారు కారుకదా!

* (General Sir Arthur cotton-his life and work-by lady hope. p. t. 204-206)

5

నేను వాళ్ళి దగవిడచి యెదురుగావున్న 'ఐస్ హౌస్'లోనికి పోయాను. హృదయతాపానికి వోక మూల్ డ్రింకు తీసుకుని త్రాగుతూనేవున్నాను. నార్మన్టీ, దానికి యెదురుగావున్న బండ్లివాళ్లు, అంగులో నారాయన్, రహీమాన్‌లపైపు ప్రసరించింది. వాళ్లూ నాపైపు చూచి గబగబా వచ్చారు.

"ఏమండీ! మమ్మల్ని మరచిపోయినట్లున్నారు"

"మరచిపోవడమే. అంగులో మిమ్మల్ని? సరేగానీ, మీరు ఓపని చేసిపెట్టాలిసుమా!"

"ఓ! దానికేం, మీరు చేప్పాలేగానీ, మేము చెయ్యడాని కేం?"

"సన్నగా, పొడుగ్గా వుంటాడు - చాలా చురుకుకైన వాడుకూడాను.' అతను యెవరో మీ శేమైనా తెల్సునా?"

"పొడుగ్గా, సన్నగా వుంటాడా!..... ఎవ రతను?"

"ఓహో! అతనురా..."

"ఎవర్రా అతను?"

"ఆఁ - ఎరగవూ?... క్రొత్తగా రాలేదట్రా...పడమటనుంచి."

"ఆ - ఆ - అతను క్రొత్తవాడే!" అని వాళ్ళలో వాళ్ళు కూడబలుకున్నారు.

"అతే నెవ్వరూ?" అని నే తిరిగి అడిగేను.

"అతను భారాళంగా సారధ్యం చెయ్యలేదు. అయినా మేం వుండగా అతను మీ కెందుకండి? అతన్ని మాత్రం మీరైపిలవద్దు!" అని యిద్దరూ వొకేసారి అన్నారు. వాళ్ళిద్దరూ అనుమానంగా మాట్లాడుతూ వచ్చారు.

"అతన్ని గురుంచి మీకేం తెలీదా?"

"అతను పడమటి దేశస్థు డనిమాత్రం మాకు తెలుసు."

"అతని పేరు?"

"మాకు తెలీదు" అని యిద్దరూ వొకేసారి అన్నారు. "అయినా అతను మీకు చెయ్యగల ఘనకార్యం యేంవుంది గనక" అని తిరిగి అన్నారు.

"ఆఁ - దీని కేమిటి! ... క్రొత్తవాళ్ళు వస్తూంటారు, పోతూంటారు. అందులోనూ యీరోజుల్లో మరీను! ఎవరు వచ్చినా రాకపోయినా, మీకుమాత్రం మమ్మల్ని మరచిపోవద్దుసుమండీ?"

"అరే-యింతకన్నా మరేం అతనిగురించి మీకు తెలీదన్నమాట" అనేసి వాళ్లకు రెండు డ్రింకులు యిప్పించి బయలుదేరేను.

6

ఎడతెగని ఆలోచనలతోనూ, రేకెత్తుతోన్న మనోవికారంతోనూ యింటిముఖం పట్టేను కాలినడకను. ఓప్రక్క సందులోనికి బండి ఆపి నిలబడ్డ అతను నాకంటబడ్డాడు. ఓచేతిలో కంచీకట్టా, మనోచేతిలో కర్లెం వుంది. ఇంకా దూరాన్నివున్న నన్ను వుద్దేశించి, కంచీకట్టవున్న చెయ్యి యెత్తేడు. అతన్ని చూసి, టాంగా యేమిటీ? బాడిగకు నడపడం యేమిటీ? అని మొదట నేను నా కళ్లనే నమ్మలేకపోయాను. కానీ ఆక్రొత్త టాంగావాలా రాజకుమారుడే! అని తెలుసుకుండేసరికి నా నరాలన్నీ సడలిపోయినట్లైనవి.

అతన్ని సమీపించి అతనివైపు చూచాను. అతను నన్ను చూడగానే కలవరపడ్డాడు. ముఖం పాలిపోయింది. అతని మనస్సు కష్టపెట్టకుంటూడేమోనని పరాయివాడికి మళ్లే 'బండి కాళిగా వుందా?' అన్నాను. 'ఎక్కడికండీ?' అని గత్యంతరంలేక జవాబు యిచ్చాడు.

నేను టాంగా యెక్కి ఫలానాచోటికి వెళ్లాలని చెప్పికూర్చున్నాను. నాగమ్యస్థానం సమీపించింది. అతనితో మాట్లాడాలనీ, అంతు తెలుసుకుందామనీ వేగిరపడుతూండేవాడిని కానీ, యెంతటికీ తెగింపు చెయ్యలేకపోయాను.

ఇంతలో నాబస సమీపించింది. టాంగా ఆగిపోయింది. నేను క్రిందికి దిగి అతనిముఖంలోనికి చూచాను. నేనుగానీ పొరబడలేదు గదా అన్న సంకోచంతోటే 'నేను మిమ్మల్ని యెక్కడో చూచినట్లు గుర్తు' అన్నాను.

అతను చిరునవ్వు నవ్వేడు. అదే నా మనసును కలతపరచింది. నీలాల్లాంటి అతని కండ్లు కాంతిహీనం ఐనాయి.

"అవును మీరు నన్నొకసారి కలుసుకున్నారు..."

"— అయిన్ నింగు పార్టీలోనేనా"

"అవును"

"సరే మీరోసారి లోనికి వస్తారా?... మా నౌక రీటాంగానూ చూస్తూంటాడు లెండి" అని నేను అడిగేను.

"నాతో అతి విశేషం యేముందీ?"

"మాట్లాడవలసిన పనివుంది" అని నేను పట్టుపట్టేను. అతనూ కాదనలేకపోయాడు.

"సాయంత్రం ఫలాహారం తీసుకోగానే నేను మిమ్మ కలుసుకుంటాను. లైబ్రరీవద్ద వుంటే నేనే వచ్చి కలుసుకుంటాను." అనే సరికల్లా తెల్లబోయాడు.

"నేను బండివిడిచి వోగంటైనా వుండలేనండీ?"

"ఈరోజుకు బండిని నే తీసుకున్నాను అనుకోండీ—అయితే దాన్నిమాత్రం యింటివద్ద వదలిపెట్టి రాకోరతాను. మీరుమాత్రం వొంటరిగా అక్కడ వుంటూ, నే వస్తాను గా" అనేసరికి సమాధానం చెప్పలేక వణికేడు.

అపోహ

డచ్చికథకు స్వేచ్ఛానువాదం

శ్రీ కె. పి. జి. ఆచార్య

(గత సంచిక తరువాయి)

"నేను మిమ్మల్ని నమ్ముకుని లైబ్రరీ వద్దకు వస్తాను సుమండీ" అంటూ అతని చేతిలో వోనాలుగు రూపాయలు వుంచాను. తామర తూడుల్లాంటి అతని వ్రేళ్లు కరుదు గట్టుకు పోయినాయి. కొంచెం వణికేయి కూడాను.

"తప్పకరావాలిసుమా! ...ఏం, వస్తారు గదూ?" అని తరచి తరచి అడుగుతూనే యింట్లోకి వెళ్లిపోయాను, అతనూ తిరిగి టాంగాతోలుకు పోయాడు.

7

మధ్యాహ్నం ఫలాహారం తీసుకోగానే అదనా బీదరా 'కేఫ్ మేన్‌టో' వద్దకు పోయాను. ఫలాహారం తీసుకునే బయలుదేరడాన్ని కేఫ్‌లో మరేం తీసుకోలేదు గానీ, యెందుకైనా మంచిదని రెండు 'పైనేపిల్' టిన్ను తీసుకుని మెట్లు దిగుతున్నాను, నారాయణ్ యెదురైనాడు.

"నీ టాంగాలో బీచికిపోవా లనుకుంటున్నాను."

"ఓ...ఎక్కడండీ?" అంటూనే తన సీటులోకి ఒక దూకు దూకేడు.

"అయితే, ముందు లైబ్రరీవద్దకు పోనీ, అక్కడ ఒకాయన నాకోసం యెదురుచూస్తోంటాడు. అతనుకూడా వచ్చేవాడే లే." అంటే అతను వో చెవిని వింటూనే పరుగు లెత్తించాడు. అతనందులో తరచి తరచి కనుక్కునేందుకు యేమీ లేనట్లు తటస్థంగా వూరుకున్నాడు.

"అక్కడ... ఆ క్రొత్త డ్రైవరే వున్నాడు!" 'అతనేనా' అన్నట్లు వింతగా చూస్తూ అన్నాడు.

"అవును. అతనే నాతో వచ్చేది."

"అతనా!" అంటూ నన్ను యెగాదిగా చూచాడు. 'ఏం యీయనకు యేమైనా మతిపోయిందా!' అన్న అర్థాన్ని స్ఫురింపచేసుకున్నాయి ఆ చూపులు. వస్తూన్న కోపాన్ని దిగమ్రింగుతూ," మీ యిష్టం వచ్చినట్లు చెయ్యడానికి మీకు స్వతంత్రం వుందండీ!" అన్నాడు.

"అతను నాకు పూర్వపరిచయస్థుడు. ఈనాటికి అతని కర్మం యిల్లా కాలిపోయింది. తను బ్రతికివున్న రోజుల్లో రాజకుమారుడే మరి!"

"ఓ...యిల్లాంటి వాళ్లను వెల్లాకినే లక్షాలొంపైను దిని చూస్తోంటాం. నేనూ వోపెద్దరాజునే యెరగుదును. ఇప్పుడు అడుక్కుతింటూన్నాడు. దానికి ఏమేరం చేయగలరు?" అంటూ బండిని ఆపేడు.

నేను క్రిందకి జరిగి, అతన్ని లోనికి రమ్మని కోరేను. అతనిముఖం వివర్ణత చెందింది. "గోపలకు రండి! ఈ రోజంతా మీతో స్వేచ్ఛగా తిరుగాలని వుంది" అని తిరిగి పిల్చాను.

అతను మారు మాట్లాడకుండా టాంగా యెక్కి నాప్రక్కనే కూర్చున్నాడు.

"మీరేమీ అనుకోనట్లైతే-మరీ రొక్కటంగావుండే వీధుల్లోంచి పోనీకండి" అని అతి ప్రయత్నంమీద అన్నాడు. అతని మాటలు లోపలివి లోపలనే మ్రుగ్గిపోయాయి. ఇంకా యిప్పుడిప్పుడే మాటలు వస్తోన్న పసిపాపకు మల్లే వుచ్చరించాడు.

